తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
23 ఫిబ్రవరి 2026
పేజీలు : 8

# ముడుపుల మాయాజాలమా?




**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22 జనం సాక్షి:**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో డ్రైనేజీ బాట ఆక్రమణ వ్యవహారం ముదిరి పాకాన పడింది. బహిరంగంగానే డ్రైనేజీ స్థలాన్ని ఒక వ్యక్తి కబ్జా చేసినా, దానిపై పత్రికా సాక్షిగా వార్తా కథనాలు వెలువడినా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం కబ్జాదారుడికే వత్తాసు పలుకుతుండటం విస్మయానికి గురిచేస్తోంది. ఎంపీడీవో వంశీధర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం ఈ అక్రమ కట్టడాలు డ్రైనేజీ ఆక్రమణపై గ్రామస్తులు ఇప్పటికే మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశీధర్ లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఉన్నతాధికారికి ఫిర్యాదు అందినా, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆక్రమణలు తొలగించాల్సింది పోయి, పంచాయతీ కార్యాలయంలోనే ఆక్రమణదారుడికి అనుకూలంగా పంచాయతీ నిర్వహించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

**పంచాయతీ కార్యదర్శి రాజకీయ భజన**
విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఈ ఆక్రమణ వెనుక స్థానిక రాజకీయ నాయకుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. సదరు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిన పంచాయతీ కార్యదర్శి స్థానిక సర్పంచ్, నిబంధనలను పక్కనబెట్టి కబ్జాదారుడికి అండగా నిలుస్తున్నారు. బాధితుల పక్షాన నిలవాల్సిన కార్యదర్శి, స్వయంగా ఆక్రమణదారుడికి సపోర్టుగా నిలబడటం వెనుక భారీగా ముడుపులు అందాయా లేక రాజకీయ భయమా అని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

- పాములపాడులో అధికార కబ్జా ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా కదలని యంత్రాంగం
- కబ్జాదారుడికి రక్షణ కవచంలా పంచాయతీ కార్యదర్శి
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారా
- డ్రైనేజీ బాట ఆక్రమణపై వార్తలు వచ్చినా మొద్దు నిద్రలో అధికారులు గ్రామస్తుల నిప్పులు

**ప్రజా సౌకర్యాలు గాలికి కబ్జాలే మిగిలి**
డ్రైనేజీ బాట మూసుకుపోవడంతో వర్షపు నీరు, మురుగు నీరు నిలిచిపోయి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు అధికారులు స్పందించి తక్షణమే ఆక్రమణలు తొలగించకపోతే, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని పాములపాడు గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఎంపీడీవో వంశీధర్ స్పందించి, బాధ్యులైన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.



# జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ తల్లి దేవాలయం నందు, నూతనంగా ఎన్నికైన హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావుగౌడ్ అధ్యక్షతన పాపన్న గౌడ్ ఫోటో మెమొంట్లను అందించి, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు వల్లపుదాసు కృష్ణ గౌడ్, చేన్నగాని సైదులు గౌడ్, బెల్లంకొండ లలిత శ్రీనివాస్ గౌడ్, యరగాని సుష్మా మురళి గౌడ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్, బెల్లంకొండ చిరంజీవి పెద్ద గౌడ్, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, కీతవారిగూడెం సర్పంచ్ రామనాదం గౌడ్, నర్సింగ్ డాక్టర్ రంజిత్ గౌడ్, తుమ్మల సైదులు గౌడ్, కొప్పు రామకృష్ణ గౌడ్, పురుషోత్తం గౌడ్, కుక్కడపు సైదులు గౌడ్, సోమగాని భాస్కర్ గౌడ్ , ఆయిల లక్ష్మణ్ గౌడ్, తండు రమేష్ గౌడ్ , సుబ్బు గౌడ్, చికూరి రామయ్య గౌడ్, కోటయ్య గౌడ్, ఐ ఎన్ టి యు సి బెల్లంకొండ గురవయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, తండు వెంకన్న గౌడ్, జనిగల శ్రీనివాస్ గౌడ్, పుట్ట గోవింద గౌడ్ , పుట్ట వెంకన్న గౌడ్, కుక్కడపు రామకృష్ణ గౌడ్, బెల్లంకొండ సైదులు గౌడ్, నర్సింగ్ సతీష్ గౌడ్, కేశగాని వీరయ్య గౌడ్, కారింగుల కాశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టుని పక్కన పెట్టింది

# కూడా గత ప్రభుత్వమే

- ✧ గత ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టుపై లక్షల కోట్లు దుర్వినియోగం చేసింది
- ✧ ఎం.ఎల్.ఏ రాగమయి

**పెనుబల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)**
గత ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్ట్ పై లక్షలకోట్లు వెచ్చించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి సీతారామ ప్రాజెక్టుపై పూర్తి అశ్రద్ధ వహించి వదిలేసిందని సత్తుపల్లి ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఆదివారం పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ6కు కాలువపనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం అశ్రద్ధ చేసివదిలేసిన సీతారామ ప్రాజెక్ట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో మంత్రులు బట్టి, శ్రీనివాసరెడ్డి సహకారంతో సీతారామ ప్రాజెక్టుని పూర్తిచేసు కున్నామని అన్నారు. కాలువ పనులలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రిజ్వాన, తాసిల్దార్ వీరభద్ర నాయక్ ఎంపిడిఓ అన్నపూర్ణ నీటిపారుదల శాఖ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,



నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, సోమరాజు సీతారామరావు, గూడూరు మాధవరెడ్డి, దొంతు మాధవ తదితరులు పాల్గొన్నారు.

# కారు బోల్తా నలుగురికి గాయాలు

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 22 (జనం సాక్షి):**
మండలంలోని జలాల్ పూర్ గ్రామ బస్టాప్ సమీపంలో శనివారం కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో నలుగురు యువకులు



గాయపడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, ఒకరికి చెయ్యి, మరొకరికి కాలు విరిగినట్లు సమాచారం.



గాయపడిన వారిని వెంటనే ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



# ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, ఫిబ్రవరి 22(జనంసాక్షి)**
మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఈర్లపల్లి నర్సమ్మ అనారోగ్యం తో ఆదివారం మృతి చెందారు. ఆమె కుటుంబానికి గ్రామ సర్పంచ్ పైళ్ళ సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మంగా జగన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తా



**చౌటుప్పల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)**
వార్డు అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కౌన్సిలర్ ను కృష్ణనగర్, కంచరకుట్ల కాలనీ వార్డువాసులు ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో, ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్గా గెలుపొందడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డును అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి మహేందర్ రెడ్డి,చెవగోని వెంకటేష్ గౌడ్,కుమార్ గౌడ్, మార్గం నరసింహ యాదవ్, జువారి జంగయ్య, మాల శివ, సాయి రెడ్డి, రమేష్, సభావతి నాగేష్, కరెంటు రోజు, చందు నాయక్, మేరెడ్డి కృష్ణవేణి, వనం వెంకటేష్ , కాలనీవాసులు పాల్గొన్నారు.



# జాతర ఉత్సవాలు ప్రారంభం

**కనగల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)**
అంతపేట గ్రామంలో శ్రీ సోమేశ్వరాలయ జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమైనాయి. మూడు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాల లో దేవతామూర్తుల కళ్యాణోత్సవం, రథం ఊరేగింపు, అగ్నిగుండాలు, వివిధ పల్లె సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమం మొదటి రోజున కుంభం ప్రీతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామవాసి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీలత వెంకటేశం, మాడుగుల వెంకటయ్య, రాచమల్ల వెంకట్రెడ్డి, గూడెపు జలంధర్, పూసపాటి శంకరప్ప, వెంకటయ్య, భుజంగం తదితరులున్నారు.

# పురాతన ఆలయాలను పరిరక్షించుకోవాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో శనివారం రాత్రి మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది దంపతులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వందల ఏళ్ల చరిత్ర గల పురాతన వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. దేవాలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల మురళీధరాచార్యులు వేణుగోపాల స్వామి ఆలయం కు వచ్చే తహసిల్దార్ కార్యాలయ రోడ్డులో ఆర్చిని ఏర్పాటు చేయాలని చైర్ పర్సన్ ను కోరగా ఆర్చిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల మురళీధరచార్యులు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, యామా సంతోష్, కందిమళ్ల శంకర్, శ్రీరంగం రాము, శ్రీరంగం శ్రీనివాస్, ఈగ కృష్ణమూర్తి, కర్నాటి శ్రీనివాస్, మహిళా ఆండాళ్ గోష్టి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**బంజారా సమాజానికి మార్గదర్శిగా నిలిచారు**

**ఇంద్రియాల సర్పంచ్ దిరావత్ వెంకటేష్**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):**
మండలంలోని ఇంద్రియాల గ్రామపంచాయతీ పరిధిలోని మొగ్రివాణికుంట తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ దిరావత్ వెంకటేష్ హాజరై మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శిగా నిలిచారని, ఆయన ఆశయాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. మహారాజ్ బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు శ్రీకాంత్, మాజీ వార్డ్ సభ్యుడు ధరావత్ రవి, బర్మవత్ నంద, గుగులోత్ పాపారాయుడు, ధీరవత్ భీమ్లా, గుగులోత్ చందర్, లక్ష్మణ్, బర్మవత్ బీక్నా, రాందాస్, ధీరవత్ రవి, శంకర్, రాజు, ధీరవత్ మహేందర్, భూపాల్, ఇస్లావత్ అర్జున్, బర్మవత్ కార్తీక్, వీరన్న, శ్రీధర్, గణేష్, మంగ్త్, వెంకటేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# హాలియాలో బంజారా భవన్ ప్రారంభోత్సవం

❑ **సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు..**

**హాలియా, ఫిబ్రవరి 22 జనంసాక్షి:.**
నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలో నిర్మించిన బంజారా భవన్ ప్రారంభోత్సవం, శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి భోగ్ బండార్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు ఆదివారం భవన్ వద్దకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు.
సంఘం అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శి రమావత్ రవి నాయక్, కోశాధికారి బాణావత్ సక్రు నాయక్, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు జటావత్ రవి నాయక్, అనుముల మండల అధ్యక్షుడు సప్పావత్ పాండు నాయక్, నాయకులు బాణావతు లచ్చిరామ్ నాయక్, రమావత్ భిక్న నాయక్ తదితరులు కార్యక్రమ విజయంపై చర్చించారు.
రేపు జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐదు మండలాల బంజారా సోదరులు, గిరిజన నాయకులు, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువతీ.. యువకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు నల్గొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్సీ ఎం.సి కోటిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు ఇస్లావత్ రామచంద్ర నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భగవాన్ నాయక్ పాల్గొననున్నట్లు తెలిపారు.



అలాగే బంజారా సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటీసీలు, మాజీ ఎంపీపీలు, బంజారా సోదర సోదరీమణులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం విజ్ఞప్తి చేసింది.

# బిఆర్ఎస్ నాయకుల సందడి

## అనిల్-పావనిల వివాహ వేడుకలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, కడారి అంజయ్య

**గుర్రంపోడు ఫిబ్రవరి 22 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల శకాజిపురం గ్రామానికి చెందిన గంగుల ఓంకారం - లక్ష్మమ్మ దంపతుల కుమారుడు అనిల్, పావనిల వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. గుడిపల్లి మండలం చిలకమర్రి గ్రామంలోని ప్రేమ్ గార్డెన్ వేదికగా జరిగిన ఈ వేడుకకు పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వధూవరుల కుటుంబ సభ్యులతో. ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య, పాశం గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు జాల మల్లేష్, కన్నబోయిన శ్రీకాంత్ యాదవ్, శ్రీను, సురేష్, రమేష్, వెంకటయ్య, రవి, జనార్ధన్, గంగుల సత్తయ్య, శీను మరియు వెంకటాపురం గ్రామ ముఖ్య కార్యకర్తలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.



## లారీ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)**

రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అన్నేపల్లి అంజిరెడ్డి (70), తండ్రి లేట్ కాశిరెడ్డి, ఈ నెల 21న తన గ్లామర్ బైక్ పై తంగడపల్లి నుండి ఆరెగూడెం గ్రామానికి వెళ్తున్నాడు. మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో తంగడపల్లి వద్ద అంజిరెడ్డి బైక్‌పై యూటర్న్ తీసుకుంటుండగా, విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి అంజిరెడ్డి బైక్‌ను వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంజిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి, 108 అంబులెన్స్ ద్వారా బాధితుడిని చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బాధితుడి కుమారుడు అన్నేపల్లి కొండల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

**చౌటుప్పల్ ఫిబ్రవరి 22(జనం సాక్షి)**

రోడ్డుపై నిలిపి ఉంచిన లారీని మరో లారీ ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మల్కాపురం గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మావిళ్ళ మల్లయ్య (36), లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నారు.తన లారీలో కెసిపి సిమెంట్ లోడ్‌తో జగ్గయ్యపేట నుండి హైదరాబాద్ వైపు బయలుదేరారు. ఆదివారం తెల్లవారు జామున 4:15 గంటల సమయంలో చౌటుప్పల్ మండల పరిధిలోని మల్కాపురం గ్రామ శివారుకు చేరుకోగా,అదే రోడ్డుపై మరో లారీ ఎటువంటి సిగ్నల్స్ లేకుండా నిలిపి ఉంచడంతో, మల్లయ్య తన లారీని అదుపు చేయలేక వెనుక నుండి బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ. హాస్పిటల్‌కు తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ మల్లయ్య అదే రోజు ఉదయం 9:15 గంటలకు మృతి చెందారు. మృతుడి భార్య మావిళ్ళ సాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఉపేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు డిప్లమా కోర్సులపై అవగాహన

- పాలిటెక్నిక్ విద్య తక్కువ ఖర్చుతో, త్వరగా ఉద్యోగం వచ్చే అవకాశాలు..
- గ్రామీణ పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్య వరం
- ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మెరుగైన నాణ్యమైన విద్య అందిస్తోంది.










**మణుగూరు, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):**

గతంలో కంటే ఇప్పుడు విద్యాభ్యాసంలో ఎన్నో మార్పులొచ్చాయి. 2003 సంవత్సరం వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యార్థుల సంఖ్య తో పాటు ఉత్తీర్ణత శాతం బాగుంది. ఆ తర్వాత ప్రైవేటు పాఠశాల, కళాశాల మోజుతో తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించి చదివించారు. చదువు సారెడు బలపాలు దోషెడు అన్న చందంగా టెస్ట్ బుక్స్ మెటీరియల్ వర్క్ బుక్స్ పేరుతో భారీగా ఆశ చూపారు. బరువైన పుస్తకాలతో బలహీనమైన చదువులతో నెట్టు కొచ్చారు. ప్రవేట్ పాఠశాల కళాశాల యాజమాన్యం 2020 వరకు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లింది. ఆ తర్వాత 2021 లో కరోనా దెబ్బకు పెద్దవాళ్ళ నుంచి సామాన్య తల్లిదండ్రుల వరకు ఎంతో జ్ఞానోదయం కలిగింది. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల, కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మంచి ఫలితాలు రావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో గురుకులాలు, రెసిడెన్స్ కళాశాల్లో మొగ్గు చూపారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు ఫలితాలు కూడా ఎక్కువే వస్తుండటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యోగితా రాణా ,టీబీ సెట్ కమిషనర్ దేవసేన, కార్యదర్శి పుల్లయ్య ఆదేశాల మేరకు మణుగూరు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి. నాగముని ,ఇన్చార్జి ప్రిన్సిపాల్ పివివి రమణ మూర్తి ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు, ఉపాధ్యాయు లకు, తల్లిదండ్రు లకు డిప్లమా కోర్సులు పూర్తి చేసిన తర్వాత లభించే ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కల్పించారు.

**టీజీ పాలీసెట్ అనగా :**

ఇది 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు డిప్లొమా (పాలిటెక్నిక్) కోర్సుల్లో ప్రవేశానికి రాసే ప్రవేశ పరీక్ష ఈ పరీక్షను ఎస్ బి సెట్ తెలంగాణ నిర్వహిస్తుంది.అర్హత ఎస్ ఎస్ సి/ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి. ఇందులోగణితం, సైన్స్ సబ్జెక్ట్స్ ప్రాధాన్యం.వయస్సు పరిమితులు, రిజర్వేషన్ నిబంధనలు తప్పనిసరి పరీక్ష విధానం గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ 10వ తరగతి సిలబస్ నుంచే ప్రశ్నలు వస్తాయి.ఓ ఎం ఆర్ షీట్ లో నింపాలి. ప్రాక్టికల్ అవగాహన సిలబస్‌పై స్పష్టత ముఖ్యమైన టాపిక్స్‌పై ఫోకస్ పెట్టి చదవతే విజయం మీదే..

**కోర్సులు , కెరీర్ అవకాశాలు:**

10వ తరగతి తర్వాత మంచి భవిష్యత్తు కోసం అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది టీజీ పాలిసెట్ ఇది పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష.ఈ పరీక్ష ద్వారా మీరు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ వంటి కోర్సుల్లో చేరవచ్చు. డిప్లొమా పూర్తయ్యాక మీరు నేరుగా ఉద్యోగంలో చేరవచ్చు లేదా లేటరల్ ఎంట్రీ ద్వారా ఇంజినీరింగ్ (బీటెక్) చదవవచ్చు. ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పాలి టెక్నిక్ విద్య తక్కువ ఖర్చుతో, త్వరగా ఉద్యోగం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో కే ప్రతాప్ ఎలక్ట్రికల్ విభాగం, బి కృష్ణ మెకానికల్ విభాగం, కే ప్రసాద్ మైనింగ్ విభాగంఇతరఅధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య మిస్టరీ నిషేధించిన పోలీసులు

## వ్యాపారంలో ఇద్దరు మధ్య ఆర్థిక లావేదలతో శ్రీనివాస్ హత్య



**కూసుమంచి ఫిబ్రవరి 22(జనం సాక్షి)**

ఈనెల 15వ తేదీన పాలేరు రిజర్వాయర్ లో ప్రమాదవశాత్తు కారు యాక్సిడెంట్ లో మరణించాడు అనుకున్నా బొగ్గుల శ్రీనివాస్ హత్య మిస్టరీ ని సీఐ సంజీవ్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది నాలుగు విభాగాలుగా విడిపోయి ఎట్టకేలకు బొగ్గుల శ్రీనివాస్ హత్య మిస్టరీని త్వరితగతిన చేదించారు మృతుడు బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాదులోని తార్నాక లో నివాసం ఉంటూ యూట్యూబ్ ఛానల్ వృత్తిగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు ఇతని ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా కాగా మృతుడు తన పాత మిత్రుడి తో యూట్యూబ్ ఛానల్ నిర్వహించుకుంటూ చేస్తున్న వ్యాపారంలో ఇద్దరు మధ్య ఆర్థిక లావేదల పొరపొచ్చాల తో శ్రీనివాస్ హత్య కావించబడ్డాడు.

బొగ్గుల శ్రీనివాస్ అనుమానాస్పద మృతి ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. దర్యాప్తులో భాగంగా మృతుడుగొల్ల ఏ బొగ్గుల శ్రీనివాస్ యూట్యూబ్ మరియు ఇంస్టాగ్రామ్ లలో వీడియోలు చేస్తూ, హైదరాబాద్ లోఉంటున్నాడు.గొల్ల ఏ బొగ్గుల శ్రీనివాస్ మరియు ప్రధాన నిందితుడు (ఏ1).మేకల వేణుమాధవ్ రెడ్డి సిల్వర్ జూబ్లీ కాలేజీ లో చదువుకున్నారు, కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్ళిన క్రమములో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బిఒజీజీయు ఎల్ ఏ బిబికూర్య పేరుతో జీఎస్‌టీ లైసెన్స్ కలదు. మేకల వేణుమాధవ్ రెడ్డి సొంతంగా "మేకా ప్రాజెక్ట్స్" అనే కంపనీ పెట్టి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేయుచున్నాడు.

మృతుడు శ్రీనివాసు కు చెందిన బిఒజీజీయు ఎల్ ఏ బిబికూర్య పేరు మీద ఫేక్ ఇన్ వాయిస్ అండ్ సేల్స్ ఫైల్ చేసి మంచి లాభాలు సంపాదించ వచ్చని మేకల వేణుమాధవ్ రెడ్డి చెప్పగా, శ్రీనివాస్ సరేనని తన జీఎస్‌టీ లైసెన్స్ఉపయోగించుకున్ననీదుకు 50% ప్రాఫిట్ ఇవ్వాలని చెప్పినాడు. ఈవిధంగా, వారు 2022-25 వరకు జీఎస్‌టీ ఫైలింగ్స్ తో దాదాపు రూ. 90 లక్షలు సమపాదించినారు. అందులో శ్రీనివాస్ వాటా రూ. 45 లక్షలు కాగా, మేకల వేణుమాధవ్ రెడ్డిరూ. 15 లక్షల రూపాయలు శ్రీనివాసుకు యిచ్చినాడు. మిగతా 30 లక్షలు తనకు ఆర్థిక ఇబ్బందులు కావడము వలన తరువాత ఇస్తానని శ్రీనివాసుకు చెప్పినాడు. ఇదే క్రమములో జీఎస్‌టీ ప్రాడ్ కు సంబంధించి మేకల వేణుమాధవ్ రెడ్డిమరియు మృతుడు శ్రీనివాస్ కు జీఎస్‌టీ డిపార్ట్మెంట్ నుండి నోటిస్ లు వచ్చినాయి. మరియు శ్రీనివాస్ యొక్క ఖఉఉజఒం ఃఃఖి లైసెన్సు ను జీఎస్‌టీ డిపార్ట్మెంట్ వారు క్లోజ్ చేసినారు. దీంతో శ్రీనివాస్ తనకు చెల్లించాల్సిన ప్రాఫిట్ 30 లక్షలు మరియు క్లోస్ అయిన జీఎస్‌టీ లైసెన్సు ను ఆక్టివ్ చేయాలని చెప్పినాడు అట్టి లైసెన్సు యాక్టివేట్ చేయాలంటే దాదాపు కోటి రూపాయలకు పైనే జరిమానా కట్టవలసి ఉంటుంది.ఇట్టి విషయంలో వారి మధ్య వివాదాలు తలెత్తి నాయి.

ఆర్థిక ఒత్తిడి, లైసెన్సు యాక్టి వేషన్ కు కోటి రూపాయలు మరియు మృతుడి ఒత్తిడి తదితర కారణాల వల్ల ఏ1. మేకల వేణుమాధవ్ రెడ్డి, ఏ2 పోకల కోటేశ్వర రావు (అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), ఏ3 షేక్ అబ్దుల్ హఫీజ్ మరియు ఏ4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్‌లతో కలిసి మృతుడిని హత్య చేయాలని కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. దీనికి గానుఏ3 షేక్ అబ్దుల్ హఫీజ్ మరియు ఏ4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్ లు 5 లక్షల సూఫారీ యిచ్చినారు. తేదీ 13.02.2026 రాత్రి మృతుడికి పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికి విజయవాడకు వెళ్దామని చెప్పి వాహనంలో తీసుకువెళ్లినట్లు తెలిసింది. 14.02.2026 తెల్లవారుజామున నకిరేకల్ నుండి జనగాం వైపు వెళ్ళే దారిలో జనసంచారం లేని ప్రదేశంలో కారులో నిందితులు కత్తులు మరియు ఐరన్ రాడ్లతో మృతుని తలపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.హత్య అనంతరం ఇట్టి ఘటనను రోడ్డు ప్రమాదంగా చూపించేందుకు మృతదేహంతో పాటు వాహనాన్ని పాలేరు రిజర్వాయర్‌లో పడవేసినట్లు సమాచారం. సాంకేతిక ఆధారాలు, మరియు ఇతర సాక్ష్యాల ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిసింది. హత్యలో ఉపయోగించిన ఆయుధాలు మరియు ఇతర భౌతిక సాక్ష్యాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతోంది.ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు అధికారి టి. సంజీవ్, సిఐ కూసుమంచి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.కేసు నమోదైన వెంటేనే ఏసిపి ఖమ్మం రూరల్ గారు చాకచక్యంగా వ్యవహరించి కూసుమంచి సిఐ టి. సంజీవ్ గారి అద్వర్యములో కూసుమంచి ఏస్ జె.నాగరాజు , నేలకొండపల్లి ఏస్ ఐ పి . సంతోష్ మరియు తిరుమలాయపాలెం ఏస్ ఐ టి .జగదీష్,పి ఏస్ ఐ ఖూఎ దివ్య లను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి కేసు త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.

ఆదేవిదంగా ఈ కేసులో సహకారం అందించిన నేలకొండపల్లి, తిరుమలయపాలెం, కూసుమంచి ఏస్ ఐ లకు,మరియు సాంకేతిక సహకారం అందించిన శ్రీకాంత్, సతీశ్, వినయ్, ఉదయ్ మరియు సిబ్బంది పూర్ణ చందర్ రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోబన్, సీతారాములు మరియు హోమ్ గార్డ్ రాంబాబు లను ఏసిపి అభినందించారు.

# ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**సూర్యాపేట(జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో 2012- 13 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 13 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు. నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తమ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు సిద్ధార్థ హైస్కూల్ పునాది వేసిందన్నారు. అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు, ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మద్రు హనుమంతరావు, నాటి ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, సైదులు, రమేష్, సుజాత, కాంతారావు, లింగయ్య, ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన బురాన్ కుటుంబానికి రూ. 55,000 ఆర్థిక సాయం

**గుర్రంపోడు ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** పదో తరగతిలో కలిసి చదువుకున్నారు.. ఆ జ్ఞాపకాలతోనే స్నేహ బంధాన్ని కొనసాగించారు. కష్టం వచ్చిందని తెలియగానే అందరూ ఒకటయ్యారు. అకాల మరణం చెందిన తమ మిత్రుడి కుటుంబానికి మేమున్నామంటూ అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు పోచంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ 2001 బ్యాచ్ విద్యార్థులు. గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన బురాన్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయి సల్మా (భార్య), ఆమె పిల్లలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న బురాన్ పాఠశాల మిత్రులు (2001 బ్యాచ్), తమ మిత్రుని జ్ఞాపకార్థం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. వెంటనే అందరూ కలిసి రూ. 55,000/- నగదును పోగు చేశారు. ఆదివారం గ్రామంలో మృతుని భార్య సల్మాకు ఈ మొత్తాన్ని అందజేసి, ధైర్యం చెప్పారు. ఆపదలో ఆదుకున్న తోటి మిత్రుల చొరవను చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. చదువుకున్న స్కూల్ వేరైనా, ఊరు వేరైనా స్నేహానికి హద్దులు లేవని నిరూపించిన ఈ బ్యాచ్ మిత్రులను గ్రామస్తులు మరియు మండల ప్రజలు కొనియాడుతున్నారు.

## వైస్ చైర్మన్ గోశిక వినయ్ కు సన్మానం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)** చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గోశిక వినయ్ కుమార్‌ను చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్ధ వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అర్ధ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, వినయ్ కుమార్ నాయకత్వంలో మున్సిపాలిటీ అన్ని రంగాల్లోనూ పురోగతి సాధిస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలందుతాయని ఆయన పేర్కొన్నారు. నూతన వైస్ ఛైర్మన్ తన పదవీ కాలంలో అభివృద్ధి పథంలో మున్సిపాలిటీని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల నాయకులు కంచరకుంట్ల రామ్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుందే మహేష్, సాయిరాం, శివ, పల్చం సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రజక కుటుంబంపై దాడి చేసి 2 నెలల బేబీని బలి తీసుకున్న వ్యక్తులపై

# చర్యలు తీసుకోవాలి

### మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలో రజక కుటుంబంపై దాడి చేసి 2 నెలల బేబీని బలి తీసుకున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుజూర్ నగర్ మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా మండలం కుమ్మెర శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవంలో రజక కుటుంబంపై దాడి చేసి 2 నెలల చిన్నారిని బలిగొన్న ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉంధ్యాల శ్రీనివాసరెడ్డి, తుకారం రెడ్డి, సతీష్ రెడ్డి, కన్నిరెడ్డి లపై కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. చిలికేశ్వరం చంద్రకళ రజక కుటుంబం శ్రీమల్లికార్జున స్వామి దర్శనం చేసుకోవడానికి వెళ్లగా దర్శనం చేసుకోకుండా నిర్వాహకులు చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోగా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించగా వారిపై బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ అతికిరాతకంగా క్రూరంగా కొట్టి చిన్నారిని కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను ఎందుకు పోలీసులు కేసు నమోదు చేయడం లేదని, బాధితులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లగా పోలీసులు బాధితులనే బెదిరించి, పైగా బాధితుల మీదనే కేసులు బనాయించి, బాధితుల ఫిర్యాదును తీసుకోకుండా వెనక్కు పంపించిన పోలీసులు న్యాయం చేయకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గూడెపు నాగలింగం, దుగ్గి వర్మ, రేపాకుల కోటయ్య, గూడెపు నవీన్, ఉల్లెందుల వెంకటేశ్వర్లు, వడ్లానపు సత్యనారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నగర మేయర్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**కనగల్లు, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)** నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలను ధర్వేశిపురం ఆలయ మాజీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి లు ఆదివారం వారి స్వగృహంలో కలిసి శు భాకాంక్షలు తెలియజేసి శాలువాకు సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ధర్వేశిపురం సర్పంచ్ రాయల శేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు నాగో జు మల్లాచారి, చిలకమర్రి శ్రవణ కుమార చార్యులు, ఆలయ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచరకుంట్ల గోపాల్ రెడ్డి ఆలయ జూనియర్ అసిస్టెంట్ కోసం ఉపేందర్ రెడ్డి, తదితరులున్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలి

❑మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు

❑ఎలిమినేటి రమేష్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం



**సూర్యాపేట(జనంసాక్షి):** మున్నూరు కాపులు అన్ని రంగాలతో పాటు ఆర్థికంగా ఎదగాలని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అక్షర స్కూల్ లో మున్నూరు కాపు మహాసభ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మున్నూరు కాపు యువత సమాజానికి దిక్సూచిగా నిలువాలని అప్పుడే సమాజంలో మున్నూరు కాపులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలర్ గా ఎన్నిక కావడంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఐదు సంవత్సరాలు వార్డును అభివృద్ధి చేస్తే తర్వాత మళ్లీ వార్డు ప్రజలు గెలిపించుకుంటారని అన్నారు. వార్డులో ఎవరైనా మున్నూరు కాపు కులానికి చెందిన వాళ్లు సహాయానికి వస్తే మన వంతుగా సహాయం చేయాలని తెలిపారు. జిల్లాలో మున్నూరు కాపు వాళ్లకు ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ కు తెలిపితే మా దృష్టికి తీసుకొస్తారని తెలిపారు. సంఘం అభివృద్ధికి ప్రతి గ్రామం, వార్డులో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మీటింగ్ నిర్వహించి సంఘ సమస్యలు ఏమైనా ఉంటే సంఘ సభ్యులు చర్చించుకుని పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోండూరు వినోద్ కుమార్, రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ గడేకర్ల సత్యనారాయణ, మున్నూరు కాపు మహాసభ టౌన్ అధ్యక్షుడు దేగల రమేష్, జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల వీరన్న, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు చెంచాల మణిలత శ్రీనివాస్, పిల్లల భవాని రమేష్, చిట్టిపోలు రమేష్, గాలి సాయి, మదంశెట్టి వీరన్న, శ్రీనివాస్ నాయుడు, నరేందర్ నాయుడు, త్యాగరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి
# తనవంతుగా కృషి చేస్తా
### సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి

**చంద్రుగొండ,ఫిబ్రవరి 22( జనంసాక్షి):**
చంద్రుగొండ పంచాయతీలో సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని సర్పంచ్ ఇశ్రావత రుక్మిణి తెలియజేశారు. ఆదివారం చంద్రుగొండ పంచాయతీ పరిధిలో వార్డు మెంబర్లతో కలిసి పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## సిఆర్పి యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భానోత్ సేవ్య




**చంద్రుగొండ, ఫిబ్రవరి 22( జనం సాక్షి ):**
తెలంగాణ రాష్ట్ర సీఆర్పీ యూనియన్ ఉపాధ్యక్షులుగా బానోత్ సేవియా నాయక్ ను ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్ సత్యనారాయణ భవన్ లో ఏర్పాటుచేసిన సిఆర్పి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. చంద్రుగొండ మండలానికి చెందిన సిఆర్పి సేవియా నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడంతో మండలంలోని వివిధ సంఘాల నాయకులు అతనిని అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి,ఏఐటియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎస్ బాలరాజు,ఎం నరసింహ, తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కడారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**కల్లూరు ఫిబ్రవరి 22(జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో ఐదవ తరగతి లో ప్రవేశానికి , ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిన బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కొరకై కల్లూరు లోని గురుకుల పాఠశాల కేంద్రం లో ఆదివారం నిర్వహించిన కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రశాంతంగా ముగిసినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ పి. కనకదుర్గ తెలియజేశారు. మొత్తం 480 పరీక్షకు హాజరు కావలసి ఉండగా బాలురు 258 మందికి 242 మందిపరీక్ష కు హాజరైనట్లు , బాలికలు 222 మందికి 211 మంది పరీక్షకు హాజరైనట్లు తెలియజేశారు. 94.3 శాతంపరీక్ష రాసినట్లు, పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ పి.కనకదుర్గ తెలియజేశారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ తాతా మధు



**చంద్రుగొండ, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):**
బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మేడామోహన్రావు కుమార్తె భూమిక సాయి కిరణ్ కుమార్ల వివాహం ఇటీవల జరగా వారి స్వగృహానికి ఎమ్మెల్సీ తాతా మధు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మద్దుకూరు లో ఉప సర్పంచ్ శ్రావణ్ సోదరుడి కూతురు అనూష వివాహం ఈనెల 25న జరగనుండగా వారి నివాసానికి వెళ్లి ఆశీర్వదించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ధారా బాబు నాయకులు వేముల హరీష్, మాజీ గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు భూపతి రమేష్ సత్తి నాగేశ్వరావు మద్దుకూరు సర్పంచ్ కృష్ణవేణి, రేపల్లెవాడ సర్పంచ్ స్రవంతి, మద్దుకూరు ఉప సర్పంచ్ శ్రావణ్ మామిల్లపల్లి లక్ష్మణరావు, నరుకుల్ల వాసు,అంజన్ రావు , మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలీలో ఆత్మబంధువుగా అన్నం



**ఖమ్మం, (జనం సాక్షి):**
ఇటీవల ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ పరిధిలో గుర్తుతెలియని సుమారు 58 సంవత్సరాల వృద్ధుడు మృతి చెందారు. ఈ మేరకు ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది సమాచారం మేరకు టూ టౌన్ పోలీసులు మృతదేహాన్ని గుర్తు తెలియని మృతదేహంగా నమోదు చేసి, ఖమ్మం మార్చురీలో భద్రపరిచారు. అ నంతరం సోషల్ మీడియా ద్వారా మృతదేహాన్ని బంధువులు గుర్తించారు. మృతుడు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన భూక్య రామారావుగా నిర్ధారించారు. సుమారు 42 సంవత్సరాల క్రితం బాణాపురం నుండి వెళ్లిపోయిన భూక్య రామారావు, ఈరోజు మృతదేహంగా లభించడం హృదయ విదారకంగా మారింది. బంధువుల సమాచారం మేరకు మృతుడికి భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, అయితే ప్రస్తుతం భార్య ఎక్కడ ఉన్నారన్న విషయం తెలియరాలేదని తెలిపారు. స్వస్థలంలో సొంత ఇల్లు లేకపోవడం, కుటుంబ సభ్యులు లేకపోవడంతో మృతదేహాన్ని ఎక్కడికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించాలన్న సందిగ్ధ పరిస్థితిలో బంధువులు ఖమ్మంలోనే అంత్యక్రియలు నిర్వహించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మృతుడి బంధువుల అభ్యర్థన మేరకు, ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ ముందుకు వచ్చి మానవీయతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. టూ టౌన్ పోలీసులు, మార్చురీ సిబ్బంది, మృతుడి బంధువుల సమక్షంలో మృతదేహాన్ని అధికారికంగా స్వాధీనం చేసుకొని, గౌరవప్రదంగా తెల్ల వస్త్రంలో చుట్టి, పూల దండలతో సత్కరించి బల్లేపల్లి వైకుంఠ దామం కు తరలించి దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, ఫౌండేషన్ సిబ్బంది, మృతుడి బంధువు భూక్య ధర్మ నాయక్ పాటు పలువురు పాల్గొన్నారు. స్వార్థానికి చోటులేని ఈ సేవా కార్యక్రమం పలువురిని కదిలించింది.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో ప్రతిష్ఠ వ్యక్తుల సమావేశం

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి):**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల భాగంగా ఖమ్మం నగరంలోని కోణార్క్ హోటల్లో ప్రతిష్ఠ వ్యక్తుల సమావేశం నిర్వహించారు. వైద్యులు, వ్యాపారవేత్తలు, లెక్కల నిపుణులు, విద్యావేత్తలు మరియు ఇతర రంగాలకు చెందిన సుమారు 200 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ మాట్లాడుతూ సంస్థ స్థాపన నుంచి ఇప్పటి వరకు సాగిన కార్యకలాపాలు, విస్తరణ, సేవా కార్యక్రమాలపై వివరించారు. శతజయంతి ఉత్సవాల ద్వారా సమాజంలో అవగాహన పెంపు, సేవా కార్యక్రమాల విస్తరణ, యువత భాగస్వామ్యం పెంపు వంటి లక్ష్యాలను వివరించారు. సమాజ సమస్యల పరిష్కారంలో ప్రతి వర్గం బాధ్యతాయుతంగా పాల్గొనాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. విభాగ సంఘచాలకులు కాటేపల్లి లక్ష్మీనారాయణ, జిల్లా సంఘచాలకులు లక్కినేని ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక పరిస్థితులు, కుటుంబ వ్యవస్థ బలోపేతం, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, సామాజిక ఐక్యత వంటి అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. "పంచ పరివర్తన" అంశాన్ని ప్రస్తావిస్తూ కుటుంబ విలువలు, స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు మద్దతు, సామాజిక సమరసత, పౌర నియమాల పాటింపు, పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాల్సిన






అవసరాన్ని వివరించారు. డాక్టర్ కిషోర్ రెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.